# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శుక్రవారం

18.07.2025







# కారులో వార్



- కవితకు మూసుకుపోతున్న దారులు
- రోజురోజుకు అన్నాచెల్లెల మధ్య గ్యాప్

02లో..

- త్వరలో ఎమ్మెల్సీ కవితపై బహిష్కరణ వేటు?
- కవితకు చివరికి మిగిలేది రాజకీయ శూన్యమే
- ఒక్క శాతం కూడా ప్రభావం ఉండేనా?
- కారుకు డ్యామేజీ చేయాలన్నదే లక్ష్యమా?
- మరో షర్మిలలా..కల్వకుంట్ల కవిత



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇంటి పోరు ముదురుతోంది.ఎమ్మెల్సీ కవిత, కవిత, కేటీఆర్ మధ్య దూరం రోజురోజుకు పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ పెరుగుతున్నట్లుగా స్పష్టమవుతోంది.ఎప్పటినుంచో కవితకు,కేటీఆర్‌కు పడటం లేదనే ప్రచారం ఉంది.అయితే ఈ ప్రచారం నిజమనడానికి ఎప్పుడూ ఆధారాలు లేకున్నా ఎప్పుడైతే మాజీ సీఎం,గులాబీ బాస్‌కు కవిత లేఖ రాసిందో అప్పటినుంచే కారులో ఏదో జరుగుతుందనే వార్తలకు బలం చేకూరింది.తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని నియమించారు.

## కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్

కేటీఆర్ మిత్రుడు దుబాయ్‌లో చనిపోయాడు : సీఎం రేవంత్



దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని సీఎం రేవంత్ అన్నారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెలంగాణకు తెప్పించినట్లు తెలిపారు.

5



## హరీష్‌ది పిచ్చి వాగుడు

- అడ్డగోలు వాదన.. అర్థం లేని తర్కం
- ఉనికిని చాటు కోవాలన్న తపన
- హరీష్ రావుపై టీపీసీసీ చీఫ్ ఫైర్
- దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండి
- అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుంది: మహేష్ కుమార్ గౌడ్ సవాల్

మాజీ మంత్రి హరీష్‌రావుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం మీడియాతో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

2

## మాకూ ఒక రోజు వస్తుంది

### పోలీసులకు కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్: బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ దుర్గం శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎవరూ అధికారంలో శాశ్వతంగా ఉండరని.. తమకూ ఒక రోజు వస్తుందని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఆయన హెచ్చరించారు. కొణతం దిలీప్ చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ ఈ మేరకు కేటీఆర్ స్పందించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉం



డరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, తమకు కూడా ఒక రోజు వస్తుందని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఉద్దేశించి అన్నారు. అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ ట్వీట్ (ఎక్స్) చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. దీనిపై పోరాడుతూనే ఉంటామని తెలిపారు.

## హెచ్‌సీఏ అక్రమాల కేసు

సీఐడీ విచారణ షురూ



4

## నాలుగు రోజులు భారీ వర్షాలు

### హెచ్చరించిన ఐఎండీ

4



రాగల నాలుగురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## 125 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్

### ఎన్నికల వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన

సీఎం నితీశ్ కుమార్ మరో కీలక పథకాన్ని ప్రకటించారు. 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

5



# హరీష్‌ది పిచ్చి వాగుడు

- అడ్డగోలు వాదన.. అర్థం లేని తర్కం
- ఉనికిని చాటు కోవాలన్న తపన
- హరీష్ రావుపై టీపీసీసీ చీఫ్ ఫైర్
- దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండి
- అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుంది
- మహేష్ కుమార్ గౌడ్ సవాల్

వాస్తవం: హైదరాబాద్ :

మాజీ మంత్రి హరీష్‌రావుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం మీడియాతో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ టీపీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండి. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుంది' అని సవాల్ చేశారు. ప్రెస్ మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.



# కారులో వార్



- కవితకు మూసుకుపోతున్న దారులు
- రోజురోజుకు అన్నాచెల్లెల మధ్య గ్యాప్
- త్వరలో ఎమ్మెల్సీ కవితపై బహిష్కరణ వేటు?
- కవితకు చివరికి మిగిలేది రాజకీయ శూన్యమే
- ఒక్క శాతం కూడా ప్రభావం ఉండేనా?
- కారుకు డ్యామేజీ చేయాలన్నదే లక్ష్యమా?
- మరో షర్మిలలా..కల్వకుంట్ల కవిత



**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇంటి పోరు ముదురుతోంది.ఎమ్మెల్సీ కవిత, కవిత, కేటీఆర్ మధ్య దూరం రోజురోజుకు పెరుగుతున్నట్లుగా స్పష్టమవుతోంది.ఎప్పటినుంచో కవితకు,కేటీఆర్‌కు పడటం లేదనే ప్రచారం ఉంది.అయితే ఈ ప్రచారం నిజమనడానికి ఎప్పుడూ ఆధారాలు లేకున్నా ఎప్పుడైతే మాజీ సీఎం,గులాబీ బాస్‌కు కవిత లేఖ రాసిందో అప్పటినుంచే కారులో ఏదో జరుగుతుందనే వార్తలకు బలం చేకూరింది.తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని నియమించారు.**




బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇంటి పోరు ముదురుతోంది. ఎమ్మెల్సీ కవిత, కవిత, కేటీఆర్ మధ్య దూరం రోజురోజుకు పెరుగుతున్నట్లుగా స్పష్టమవుతోంది.ఎప్పటినుంచో కవితకు,కేటీఆర్‌కు పడటం లేదనే ప్రచారం ఉంది.అయితే ఈ ప్రచారం నిజమనడానికి ఎప్పుడూ ఆధారాలు లేకున్నా ఎప్పుడైతే మాజీ సీఎం,గులాబీ బాస్‌కు కవిత లేఖ రాసిందో అప్పటినుంచే కారులో ఏదో జరుగుతుందనే వార్తలకు బలం చేకూరింది.తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ని నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు ఆ పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం క్రమక్రమంగా తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ చర్యకు కౌంటర్‌గా బీఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్‌కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను సపోర్ట్ చేసినట్లు చెప్పారు. తనపై మల్లన్న చేసిన కామెంట్స్‌కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు.కవిత చేసిన తాజా వ్యాఖ్యలతో త్వరలోనే ఆమెపై వేటు తప్పదనే చర్చ నడుస్తోంది.కవిత వ్యవహారాన్ని ఇలానే వదిలేస్తే పార్టీకి తీరని నష్టం తప్పదని ఆ పార్టీ నేతలు మథనపడుతున్నారు.అసలు కవితకు, కేటీఆర్‌కు ఎక్కడ చెడిందో తెలియదు కానీ..ఇంటిపార్టీపైనే కవిత కత్తికట్టినట్లుగా పరిస్థితులు కన్పిస్తున్నాయి.దీనికి కారణాలు స్పష్టంగా తెలియకున్నా ఒకటి కేసుల నుంచి బయటపడటానికి బీజేపీ వేసిన ఎత్తులో భాగమైనా అయి ఉండాలి..లేదంటే రాజకీయంగా కేసీఆర్ వారసత్వాన్ని తనే కోరుకుంటున్న కారణమైనా ఉండి ఉండాలి.ఇవన్నీ కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్, షర్మిల మాదిరిగా అన్నాచెల్లెల మధ్య ఆస్తిగొడవలన్నా కారణమై ఉండాలని కొందరంటున్నారు.ఏది ఏమైనప్పటికీ కవిత మాత్రం ఇంటిపార్టీని బదనాం చేయాలనే లక్ష్యంతోనే ఉన్నట్లుగా కన్పిస్తోంది.ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని దెబ్బతీసిన మాదిరిగా ఇక్కడ కూడా వచ్చే ఎన్నికలనాటికి కేటీఆర్ టీంని పడగొట్టాలనే విధంగానే ఆమె అడుగులు ఉన్నాయని ఆ పార్టీ నేతలే కొందరంటున్నారు. అయితే ఏపీలో షర్మిల మూలంగా వైఎస్ జగన్ ప్రత్యర్థులు లాభపడ్డారేమో కానీ షర్మిలకు దక్కింది మొండిచేయే.ఇప్పుడు తెలంగాణలో కూడా షర్మిల మాదిరిగానే కవితకు దక్కేది రాజకీయ శూన్యమేనని చెప్పక తప్పదు.తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందనేది మెజార్టీ ప్రజల్లో ఉన్న భావన.ఇలాంటి పరిస్థితుల్లో పార్టీకి నష్టంకల్గించే వ్యాఖ్యలు చేయడం కవిత తన రాజకీయ భవిష్యత్‌ని తనే స్వయంగా నష్టం చేసుకుంటున్నట్లుగా అర్థమవుతోంది.ఒకవేళ తన ఇంటి పార్టీని కాదని ప్రత్యర్థి పార్టీల పంచన చేరితే కవితకు కొత్తగా ఒణగూరే ప్రయోజనం ఏంటో తెలియదు.రాజకీయంగా ఆమెకు బంగారు భవిష్యత్ ఉంటుందన్న గ్యారెంటీ ఏమీ లేదు.కనీసం తన ఇంటి పార్టీలో ఉంటే రాజీకీయ భవిష్యత్‌కు ఎలాంటి ఢోకా ఉండదనేది యథార్థం. ఇప్పటికే ఎంపీగా పనిచేశారు..ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇంతకు మించి కేసీఆర్ తనయగా అన్నిరకాల మర్యాదలు, గౌరవాలు,పార్టీ నేతలు,కార్యకర్తల జేజేలు అందుతూనే ఉన్నాయి.అయితే కొందరు భజనపరుల మాయలో ఉండి తనకి మించి రాజకీయ భవిష్యత్‌ని ఊహించుకుని తను కూర్చున్న చెట్టును తనే నరుక్కునే రాజకీయం చేయడం ఎవరికైనా తగదని గతంలో ఎన్నో సందర్భాల్లో చూశాం.వాస్తవానికి గత ఎన్నికల్లో కారు పల్టీ కొట్టడానికి కారకుల్లో ఎమ్మెల్సీ కవిత కూడా ఒకరని అంటారు.లిక్కర్ స్కాంతోపాటు పరిమితికి మించి అవినీతి వ్యవహారాల్లో వేలుపెట్టడం వంటి చర్యలతోనే పార్టీ పట్ల ప్రజల్లో చులకన భావం ఏర్పడిందంటారు.ఇప్పుడు ఒకవేళ కవిత మీద పార్టీ అధిష్టానం వేటు వేసే పక్షంలో ఆమె ప్రభావం శూన్యమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.కవిత స్వంతంగా పార్టీపెట్టినా,బీసీ నినాదం ఎత్తుకున్నా ఆమెకు దక్కేది మొండచేయే.ఎందుకంటే కవితపై ప్రజల్లో సానుభూతి ఏ కోశాన లేదన్నది యదార్థం.ఇందుకు అనేక కారణాలున్నా..ఢిల్లీ లిక్కర్ స్కాం ప్రజల్లో కవితకు తీరని డ్యామేజీ తెచ్చిపెట్టింది.మరి ఇంత డ్యామేజీ పెట్టుకుని కవిత రాజకీయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా రెండురోజులు చర్చల్లో ఉండేదే తప్ప భూ కంపం సృష్టించేది కాదు.మరి చూడాలి కవిత ఏ నిర్ణయం తీసుకుంటుందో.

.............................................................

**మానసాని కృష్ణారెడ్డి, 8074124190**

## అంగన్ వాడీలో మేధో వికాస అభివృద్ధి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం - 4 లో గురువారం విద్యార్థులకు రంగుల పరిచయంలో భాగంగా పసుపు రంగును దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. పసుపు రంగులో ఉండే పండ్లను, పుష్పాలను, వస్తువులను గుర్తించడం వంటి మేధో వికాస అభివృద్ధి పరిజ్ఞానాని నేర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు సంధ్య, చిన్నారుల తల్లులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి కండక్టర్‌కు గాయాలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వంకాయల రాములు వేములవాడ బస్ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నాడు.గురువారం కిష్టంపేట నుంచి డ్యూటీ నిమిత్తం వేములవాడకు వెళ్లే సమయంలో కొనాయిపెల్లి శివారు వద్ద బైక్ అదుపు తప్పింది. దీంతో అతనికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని వేములవాడలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

## కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం



వాస్తవం:పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండల కేంద్రంలో గల కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 50000/-(యాభై వేలు ) అందించిన జూలపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నర్సింగ్ యాదవ్‌ని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.అనంతరం నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ..ఆలయ పునర్నిర్మాణంలో భాగం పంచుకోవడం ఆనందంగా ఉందని, మండలంలో జరిగే ధార్మిక కార్యక్రమాలకి తన వంతు సాయం అందిస్తానని, పంటలు బాగా పండి మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో లోక రవీందర్ రెడ్డి, కొమ్మ పోచాలు,సిరికొండ కొమురయ్య, బండి స్వామి, మెండే రాజయ్య, కామల్ల లచ్చన్న, చీదురు శ్రీనివాస్, దారవేణి పోషాలు చింతమల్ల రాములు,నిట్టు బీరయ్య, చింతమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వాస్తవం : చందుర్తి

నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్,



స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాంను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను నియంత్రించాలి

### ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకోవాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వాస్తవం : చందుర్తి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని.. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్.. వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ ,అధికారులను ఆదేశించారు. సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, ర



హదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎట్టకేలకు వాస్తవాన్ని గుర్తించిన అధికారులు

### వాస్తవం కథనానికి స్పందన

వాస్తవం: రాజేంద్రనగర్

ఎట్టకేలకు స్పందించిన అధికారులు మ్యాన్ హెూల్‌కు మరమ్మతులు చేపట్టడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో వాస్తవం తెలుగు దినపత్రిక ఎప్పుడు ముందుంటుంది. ఇందులో భాగంగానే కొన్ని రోజులుగా రోడ్డుకు అడ్డంగా నోరు తెరుచుకుని ఉన్న


డేంజరస్ మ్యాన్ హెూల్ @ 21 డేస్

మ్యాన్ హెూల్ తో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదే విషయాన్ని బుధవారం



డేంజరస్ మ్యాన్ హెూల్@ 21 డేస్ అనే కథనం వాస్తవం దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. ఎట్టకేలకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు మ్యాన్ హెూల్ ను పూర్తిగా మూసివేసి వాహనాల రాకపోకలకు అణువుగా సిసి రోడ్డును వేశారు. అధికారులు స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి

**అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మంత్రి వివేక్**

**నర్సాపూర్ :వాస్తవం**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.నర్సాపూర్ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.జడ్పీ రోడ్ నుండి నాక్సాన్ పల్లి వరకు రూ.1.60 కోట్లు వ్య యంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.1.85 కోట్ల వ్యయంతో పెద్మబ్బుడి నుండి హాకీంపేట్ గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో బలమైన రోడ్డు మౌలిక సదుపాయాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతా



యని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ,జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి విద్యార్థుల అభ్యున్నతికి

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సీనియర్ న్యాయవాదులు కొర్సా,పర్శిక**

**చర్ల:వాస్తవం :**

అంతర్జాతీయ న్యాయ వాదుల దినోత్సవం సందర్భంగా చర్ల మండల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు బాల్య దశనుండే తాము సాధించుకునే లక్ష్యాలను నిరేషించుకోవాలని సీనియర్ న్యాయవాదులు కొర్సా కృష్ణార్జున్ రావు, పర్శిక సోమ రాజు అన్నారు. ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతి కొరకు చర్లలో విద్యార్థి నిలయం ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికే గర్వకారణమని అన్నారు. ప్రతి విద్యార్థి తాను పెద్దయిన తర్వాత ఏమి చేయాలో చిన్ననాటి నుండే నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పేద విద్యార్థుల అభ్యున్నతి కొరకు కృషిచేయాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన గోండ్వానా సంక్షేమ పరి



షత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ వనవాసీ సంస్థతో పాటు దాతలు అంద చేస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పరిటాల సంతోష్, జి లక్ష్మణ్ కుమార్, ఇర్ప ప్రకాష్, జి ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్ర సాద్, పాలెం నాగరాజు, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, వనవాసీ నిలయ ఉపాధ్యాయులు జవ్వాది మురళీకృష్ణ, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎస్సై శ్రీధర్ రెడ్డి

**హత్నూర : వాస్తవం**

నేటితరం విద్యార్థి యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనియెడల మత్తు విద్యార్థి యువతరం జీవితాలను చిత్తు చేసి కటకటాల పాలు చేస్తుందని స్థానిక హత్నూర మండల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. హత్నూర మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని కోరారు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. తల్లిదండ్రులు మానసిక శోభకు గురి కాకుండా చూడాలన్నారు. సరదాగా మత్తు పదార్థాలను అలవాటుగా చేసుకొని బానిసలుగా మారుతున్నారని



పిల్లల నడవడిగా పై తల్లిదండ్రులు దృష్టి సారించాలని అన్నారు. యువత మదక ద్రవ్యాలకు విద్యార్థులు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. అలవాటు పడటం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడతో పాటు నేర పక్కతి వైపు దారితీస్తుందన్న ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. తద్వారా కుటుంబ సభ్యులు సత్సం బంధాలకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసపై యువత చెడిపోవద్దని ఆయన సూచించారు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు.

# హెచ్‌సీఏ అక్రమాల కేసు

## సీఐడీ విచారణ షురూ

**హైదరాబాద్ :** హెచ్‌సీఏ అక్రమాల కేసులో సీఐడీ కస్టడీ విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అరెస్ట్ అయిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటె, శ్రీ చక్ర క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్, ఆయన భార్య శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవితను సీఐడీ కస్టడీకి తీసుకుంది. న్యాయవాది సమక్షంలో విచారణ కొనసాగుతోంది. ఫోర్జరీ కేసు, ఐపీఎల్ టికెట్ల వివాదం, హెచ్‌సీఏ నిధుల గోల్ మాల్‌పై జగన్‌మోహన్ రావును సీఐడీ ప్రశ్నిస్తోంది. ఆరు రోజులు పాటు నిందితులను విచారించేందుకు సీఐడీకి అనుమతించింది న్యాయస్థానం. బుధవారం మొదటి రోజు నిందితులను సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ నుంచి జగన్‌మోహరావును సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే బీసీసీఐకు సర్కార్ లేఖ రాసింది. విజిలెన్స్ రిపోర్ట్‌ను కూడా బీసీసీఐకి అందజేసింది. హెచ్‌సీఏ ప్రస్తుత బాడీను రద్దు చేయాలని బీసీసీఐకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.మరోవైపు.. హెచ్‌సీఏ స్కామ్ కేసుకు సంబంధించి ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్కామ్‌లో తలదూర్చిన నేపథ్యంలో సస్పెండ్ అయినట్లు సమాచారం.

## నాలుగు రోజులు

# భారీ వర్షాలు

## హెచ్చరించిన ఐఎండీ



**హైదరాబాద్:** రాగల నాలుగురోజులు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# 125 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్

**ఎన్నికల వేళ బీహార్ సీఎం కీలక ప్రకటన**



పాట్నా: బీహార్‌లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారాన్ని నిలబెట్టుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాల జల్లు కురిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు, పింఛన్లు వంటి కీలక హామీలు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం నితీశ్ కుమార్ మరో కీలక పథకాన్ని ప్రకటించారు. 125 యూనిట్ల లోపు కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అందుబాటు ధరల్లోనే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకూ ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ లెక్కన జులై నెల కరెంటు బిల్లు సైతం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని సీఎం వెల్లడించారు.

# కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్

**కేటీఆర్ మిత్రుడు దుబాయ్‌లో చనిపోయాడు : సీఎం రేవంత్**



ఢిల్లీ : సీఎం రేవంత్ రెడ్డి హస్తిన పర్యటన రెండోరోజు కొనసాగుతోంది. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ చిట్‌చాట్‌లో కేటీఆర్ , బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాగా తాము ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయలేదని, చేయబోమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏం జరిగిందో వారి కుటుంబసభ్యులే బయటికి వచ్చి చెప్తున్నారని.. తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పుకొచ్చారు రేవంత్. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్ హౌస్‌కి వెళ్లాలా? అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. దుబాయ్‌లో మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని చనిపోయాడని సీఎం రేవంత్ అన్నారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెలంగాణకు తెప్పించినట్లు తెలిపారు. కేటీఆర్ గంజాయి బ్యాచ్ అని.. అతని చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. డ్రగ్స్ తీసుకునే కేటీఆర్‌తో తానేం మాట్లాడతానని ఎద్దేవా చేశారు. వైట్ ఛాలెంజ్ విసిరితే పారిపోయిన వ్యక్తి కేటీఆర్ అంటూ చురకలు అంటించారు. డ్రగ్స్ పై మాట్లాడకుండా కోర్టులకు వెళ్లి స్టే తెచ్చుకుంది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు.ఏపీ విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను కేటీఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు?, అర్ధరాత్రి వేళ లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారు?.. ఇలా లోకేష్‌తో మూడుసార్లు కేటీఆర్ ఎందుకు కలవాల్సి వచ్చింది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కాపాడేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు సీఎం. మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని తేల్చి చెప్పారు.

# ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు



**వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్**

అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జులై 17 అంతర్జాతీయ నేర న్యాయ వ్యవస్థను, న్యాయం కోసం పోరాడే వారిని గుర్తు చేస్తుందని, మారణహోమం, యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగే తీవ్రమైన నేరాలకు బాధ్యులైన వారిని శిక్షించాల్సిన అవసరం ఉందని జులై 17 గుర్తు చేస్తుందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, గుడిసె సదానందం, పొత్తూరు అనిల్, కుమార్, కోళ్ల శ్రీనివాస్, విద్యాసాగర్ రావు, మాదాసు దేవయ్య, ప్రతాప సంతోష్, పిట్టల మనోహర్, నక్క దివాకర్, నడిగొట్ల హరికృష్ణ, నేదూరి అభిలాష్, భీమా మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఫేవరేట్ జట్టును ప్రకటించిన ఆకాశ్ చోప్రా

**గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీకి దక్కని చోటు**

భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తన బెస్ట్ భారత జట్టును ప్రకటించారు. టీమిండియా దిగ్గజ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలకు సైతం చోటు కల్పించలేదు. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌ను సైతం పక్కనబెట్టి రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటిచ్చాడు. ఆకాశ్ చోప్రా బెస్ట్ ప్లేయింగ్ 11 విషయానికి వస్తే.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని ఎంపిక చేశాడు. కోహ్లీ సైతం టీమిండియా విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 68 టెస్టుల్లో 40 గెలిచి, 17 మ్యాచుల్లో ఓడిపోయింది. మ రో 11 టెస్టులు డ్రాగా ముగిశాయి. సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు ఓపెనింగ్ జోడీగా, మూడోస్థానానికి రాహుల్ ద్రవిడ్, నాలుగో నెంబర్‌లో సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేశాడు. ఐదో స్థానంలో కెప్టెన్ విరాట్‌ను, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌ను తీసుకోగా.. దిగ్గజ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లేతో పాటు ఫాస్ట్ బౌలర్లుగా జస్ప్రీత్ బుమ్రా, జహీర్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఆకాశ్ చోప్రా జట్టులో ఆరుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు ఆల్ రౌండర్లు, ఓ స్పిన్నర్, ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ జట్టులో ఉన్న సెహ్వాగ్, సచిన్ సైతం బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం భారత జట్టులో ఆడుతున్న బుమ్రా, రిషబ్ పంత్‌కు మాత్రమే ఆకాశ్ చోప్రా చోటిచ్చాడు. ఇదిలా ఉండగా.. విరాట్, రోహిత్ శర్మ ఇద్దరు టెస్టులకు రిటైర్మెంట్ తర్వాత భారత జట్టు తొలిసారిగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ నెల 23 నుంచి ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నది.





# సీజన్ వ్యాధులపై భద్రం

వాస్తవం : సిరిసిల్ల

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రక్షతన సిరిసిల్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో క్షయ వ్యాధి నివారణలో ఆశా వర్కర్లు ఇంటింటి సర్వే ద్వారా రెండు వారాలకు మించి దగ్గు తెమడ బాధపడుతున్న వారిని గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలకు పంపించాలని కోరారు.ఆరోగ్య మహిళ స్క్రీనింగ్ పరీక్షలకు ఆశలు ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మహిళలను రొమ్ము క్యాన్సరు, గర్భాశయ క్యాన్సరు, నోటి క్యాన్సర్ల పరీక్షల కొరకై ఆరోగ్య మహిళా క్లినిక్ యందు పరీక్షలు చేయించవలసిందిగా సూచించారు . మలేరియా, డెంగ్యూ జ్వరాల నివారణ డ్రై డే కార్యక్రమంను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ డి ఐ ఓ డాక్టర్ సంపత్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మధ్య మానేరు జలాశయం కుడి కాల్వ ద్వారా నీటిని విడుదల చేయాలి

**రైతులు ధర్నా రాస్తారోకో**
**మిడ్ మానేరును ముట్టడిస్తాం: సిద్ధం వేణు**

వాస్తవం : ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం పొత్తూరు బ్రిడ్జిపై రైతులు నిర్వహించిన ధర్నా రాస్తారోకోకి మద్దతు తెలిపిన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారని,దుక్కి దున్ని పొలాలు సిద్ధం చేసి పెట్టారని, కానీ వర్షాలు లేక కాలువల ద్వారా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మధ్యమనేరు కుడి కాలువ,వాగు ద్వారా నీటిని విడుదల చేసి సుమారుగా 15000 ఎకరాలకు తక్షణమే నీటిని అందజేయాలని కోరారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులు నీళ్ల కోసం ఆలోచన చేసిన వెంటనే వాళ్ళు కోరిన విధంగా నీటిని విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం నీటిని అందజేసే అవకాశం ఉన్న కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది అన్నారు. ఈ విషయంపై మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు రెండు రోజులలోగా నీటిని అందజేయాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరు, కట్కూర్, వల్లంపట్ల, ఓగులాపూర్, నర్సక్కపేట, రంగంపేట, వంతడుపుల, గాలిపల్లి, జవారిపేట, తాళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని వారు మాట్లాడుతూ. ..మధ్యమానేరు జలాశయం కుడి కాలువ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని,రెండు రోజులలోపు కుడి కాలువ ద్వారా మరియు వాగు ద్వారా నీళ్లు విడుదల చేయ కపోతే రైతులం అందరం కలిసి మధ్యమానేరు ముట్టడించి గేట్లు బద్దలు కొట్టి మేమే నీటిని వదులుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలుగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ముందే కాంగ్రెస్ పార్టీ నాయకుల రసాభాస



నర్సాపూర్ : వాస్తవం

కాంగ్రెస్ పార్టీలో ఇరు మండలాల కార్యకర్తల పోరు మరోసారి భగ్గుమంది. నువ్వు ముందా.. నేను ముందా... అనే ధోరణిలో ఒకరిని ఒకరు దూషించుకుంటూ పోటీ పడడం కార్యకర్తల్లో అసహనం కలిగించింది. వివరాలకు వెళితే రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి నర్సాపూర్ రావడం జరిగింది. నర్సాపూర్ వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మార్గంలో స్వాగతం పలకడానికి వేచి ఉన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి రాగానే స్వాగతం పలికే విషయంలో నర్సాపూర్, శివంపేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోటీలు పడ్డారు. నువ్వు ముందా.. నేను ముందా.. అనే ధోరణిలో శాలువాలు కప్పడానికి ఒకరిని తోసుకుంటూ మరి ఒకరు దూకుడు ప్రదర్శించారు.

## బనకచర్లపై ప్రభుత్వం స్టాండ్ మార్చకపోతే

# ప్రజా పోరాటం తప్పదు

**చిలుక రేవంత్ రెడ్డి...**
**పలుకులు చంద్రబాబు నాయుడు**
**సిరిసిల్ల నియోజకవర్గం పర్యటనలో**
**కల్వకుంట్ల తారక రామారావు**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గోదావరి, కృష్ణ జలాల తెలంగాణ వాటా కల్పించాలని, బనకచర్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్టాండ్ మార్చకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని, చిలుక రేవంత్ రెడ్డి.. పలుకులు చంద్రబాబు నాయుడువని, జలదోపిడీకి రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడుకి కోవర్టర్లులుగా మారారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు.సిరిసిల్ల నియోజకవర్గం లో గురువారం కేటీఆర్ పర్యటన కార్యకమం నిర్వహించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... ఆరు దశాబ్దాలుగా జరిగిన జలదోపిడి ఒక ఎత్తు అయితే.. నిన్న రేవంత్ రెడ్డి చంద్రబాబుకి కోవర్ట్ లా మారి తెలంగాణ ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టాడు. బనకచర్ల గురించే చర్చకి పోను అన్న రేవంత్ రెడ్డి, రాత్రికి రాత్రి ఏం జరిగిందని మీటింగ్‌కి పోయాడు? కమిటీ చెప్పింది ఫైనల్ అని ఎలా అంటావ్? అసెంబ్లీ యే ఆమోదం లేకుండా ఎవరిని అడిగి సంతకం పెడతా అంటావ్? కాంగ్రెస్ ఎమ్మెల్యేనే తెలంగాణాలో చంద్రబాబు కోవర్టుల పాలన జరుగుతుందని అన్నారు.చిలుక రేవంత్ రెడ్డి అయితే పలుకులు మాత్రం చంద్రబాబువి. అందుకే తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టే ఇలాంటి నిర్ణయాలను ఖచ్చితంగా బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుంది. బనకచర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్టాండ్ మార్చకపోతే మరొకసారి ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధం అవుతుంది.సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత ఆరు దశాబ్దాలుగా జరిగిన జల దోపిడీ ఒకవైపు ఉంటే, నిన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో కోవర్ట్‌గా మారి బనకచర్ల ప్రాజెక్టును తాకట్టు పెట్టారు,అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై చర్చ అవసరం లేదని అన్న రేవంత్, కమిటీ మీటింగ్‌కు ఎలా వెళ్లాడు? చంద్రబాబుకు తొత్తులా పనిచేస్తున్నాడా? అని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులయ్యేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కార్యాచరణ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవరెడ్డి, కొండూరి రవీందర్రావు, ఈర్లపల్లి రాజు, శీలం స్వామి, మెంగని మనోహర్, కంచర్ల రవి గౌడ్, నియోజకవర్గంలోని బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ప్రైవేట్ ఫీజుల దోపిడీ అరికట్టాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

వాస్తవం : పెద్దపల్లి ఆర్సీ



బుక్స్ యూనిఫామ్ అధిక ధరలకు అమ్ముతున్న ప్రైవే టు స్కూల్‌ల పై చర్యలు తీసుకొని పర్మిషన్ లేని ప్రైవే ట్ పాఠశాలలను రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్ర ధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ కోరారు. ఈ సందర్భం గా అశోక్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠ శాలలపై చర్యలు తీసుకోవాలని విద్య వ్యాపారాన్ని అరి కట్టాలని పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచితంగా విద్య హక్కు చట్టం ప్రకారం సీట్లు కేటా యించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వికలాంగులకు ఐఎఫ్‌టియు మద్దతు




వాస్తవం : చెన్నూర్

తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు, ఆసరా ఆసరా పెన్షన్ దారులకు అదనంగా 2000 పెంచి 4000 ఇస్తామని రూ.4,000 ఇస్తున్న వికలాంగుల పింఛనా దారులకు 6000 ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 19 నెలలు గడుస్తున్న ఇంతవరకు వాగ్దానాన్ని నెరవేర్చలేదని జిల్లానాయకులు మాసాని రమేష్ డిమాండ్ అన్నారు. మంచిర్యాల్ జిల్లా ఆసరా పెన్షన్ దారుల, వికలాంగుల పోరాటానికి ఐఎ ఫ్టియు చెన్నూరు మండల కమిటీ మద్దతుగా నిలబ డింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణం వికలాంగులకు ఆసరా పెన్షన్ దా రులకు బకాయి పడ్డ 20 వేల కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేసి వారికి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి కొడుకుల సమ్మయ్య కుందారపు అశోక్ రామ టైంకి రాదా దుర్గం బానక్క రామ టెంక సురేష్ దుర్గం ఆకుల సంతు సంగం రాయన్నసంతు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పదవీ బాధ్యతల స్వీకరణ



వాస్తవం:రామగిరి

రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా నియమితులైన సి.జె.సురేఖ గురువా రం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేం ద్ర సుధాకరరావ కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరిం చారు. వారు భూపాలపల్లి ఏరియా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా పనిచేసి ఆర్.జీ-3 ఏరియా కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

కొడిమ్యాల:వాస్తవం



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక మునురుకాపు ఫంక్షన్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నిక లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజె పి నాయకులు అన్నారు గురువారం మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు బండ నర్సిం హారెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై ప్రచారం చేయాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించాలని సూచించారు కాంగ్రెస్ నాయ కులు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం ఆపి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు పరిచి స్థానిక సంస్థల ఎన్నికలు రావాలని అన్నారు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, చేసి మహిళలకు 2500 పెన్షన్ , వితంతు లకు 4000 పెన్షన్స్ ఇచ్చి స్థానిక ఎన్నికలకు రావాల ని. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన, ప్రస్తుత కాం గ్రెస్ పాలనలో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రజల పక్షాన పోరాడే బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామని అన్నారు కేంద్ర ప్రభు త్వం నుంచి వచ్చిన నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా ఇవ్వలేదని ఆరోపించారు స్థానిక సంస్థలకు బిజెపి అభ్యర్థుల గెలు పు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయ కులు చల్ల శ్రీని వాస్ రెడ్డి, ఏలేటి నరసింహారెడ్డి సింగి రెడ్డి తిరు పతిరె డ్డి, నాంపల్లి రాజేశం, వద్లకొండ బుచ్చి రాములు, బైరి హరీష్ అరుణ్ కుమార్ మచ్చ రాజు బల్మం రాజు భూ మేష్, సాయిబాబా ,అంజి ,అనిల్, శక్తి కేంద్రా ఇన్చా ర్జులు, బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

వాస్తవం : రామగుండం



రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించారు సందర్భంగా కొండపై ఇటీవల బయట పడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు నిర్మాణం చేస్తున్న సదరు కాం ట్రాక్టర్‌ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొ న్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉం డాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు .ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్ర హం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతంలోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటంగా మారుతుందన్నారు.

# హెచ్చరిక బోర్డును మరోసారి తొలగించిన అక్రమార్కులు

వాస్తవం : చెన్నూర్



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చ రిక బోర్డును అక్రమార్కులు తొలగించారు. గతంలో రెండు సార్లు హెచ్చరిక బోర్డును తొలగించినా ఎలాంటి చర్యలు తీసుకోని కారణంగానే ప్రభుత్వ స్థలాన్ని ఆక్ర మించేందుకు అక్రమార్కులు రెచ్చిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ మూడు సార్లు హెచ్చరికా బోర్డు మా యం చేసిన అక్రమార్కులపై చర్యలు చేపట్టకపోవడం వెనక అధికారుల ఆంతర్యం ఏంటో మరి.

## పెట్రోలియం ట్యాంకర్ల డ్రైవర్ల

# సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్**





వాస్తవం:ఉప్పల్: చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్‌లో డ్రైవర్లు,హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో,తెలంగాణ పెట్రోలియం చర్లపల్లి యూనిట్ అధ్యక్షుడు పి.గణేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రవాణా కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో న్యాయం జరగాలని,కనీస వేతనం రూ. 26,000, నైపుణ్య కార్మికులకు రూ. 36,000 చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్,హెల్త్ పాలసీ,ప్రమాద భీమా,విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డ్రైవర్లపై భారీ జరిమానాలు,శిక్షలు అన్యాయమని, మోటారు వాహనాల చట్టాన్ని న్యాయంగా అమలు చేయాలని అన్నారు. జూలై 9 కార్మిక సమ్మె విజయవంతమైందని,నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుఎర్ర అశోక్ మాట్లాడుతూ,బీపీసీఎల్ డ్రైవర్లు,హెల్పర్లు సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం. ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యం అవుతాయని అన్నారు.మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ,ఒక్కడొక్కడిగా కాకుండా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అవసరమైతే ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.జీఓ 282 రద్దు చేయాలి అన్నారు. జి. శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు మాట్లాడుతూ,12 గంటల పనివిధానం అన్యాయం అని 8 గంటల పని విధానాన్ని పాటించాలి.జీవో 282ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్.బాధ్యుడు బంగారు నర్సింగరావు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బివి.సత్యనారాయణ,డంపింగ్ యార్డ్ హెచ్ ఐ ఎం ఎస్ డబ్ల్యూ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్,చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్,ఉపాధ్యక్షులు షరీఫ్, మల్లేష్ ,సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు నాగస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజిరెడ్డి,కోశాధికారి చెన్నకేశవులు, సభ్యులు మహేష్,రాజారెడ్డి,ఖాజ, కుమారస్వామి, నాగరాజు, గంగాధర్ కార్మికులు పాల్గొన్నారు.



## తాటిచెట్టు పైనుంచి పడిన

# గీత కార్మికునికి గాయాలు

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో గీతా కార్మికుడు విక్కుర్తి పర్శరాములు (55) గురువారం శాత్రాజుపల్లి నుంచి ఎదురుగట్ల పోయే రోడ్డు లో గల పెద్దమ్మ గుడి వెనుక తాటిచెట్టు ఎక్కి కల్లు గీత గీస్తుండగా ఆకస్మాత్తుగా తాటిచెట్టు పైనుంచి జారి పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు వేములవాడ లోని మహాలక్ష్మీ హాస్పిటల్ కు తీసుకువెళ్ళి వైద్య చికిత్సలు చేయిస్తున్నారు.కడు పేదరికంతో సతమతమవుతున్న గీతా కార్మికుడు పర్శరాములు కుటుంబానికి వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి

## వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్ల పంపిణీ

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



వాస్తవం : ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డిఈ చందన పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పారితోషకం ఇచ్చిన తక్కువే అని,శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మెలగాలి కొనియాడారు. ఈకార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించిన

## పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల : వాస్తవం**





రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం దొంతన్ పల్లి గెట్ సమీపంలో గోపులారం గ్రామంలో.. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గృహ ప్రవేశం కార్యక్రమానికి వచ్చేసిన ముఖ్య అతిథి రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అనంతరం గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దొంతన పల్లి మాజీ సర్పంచ్ అశ్విని సుధాకర్ గోపులారం గ్రామస్తులు ,టైగర్ విష్ణు శ్రీపాల్ సునీల్ దయాకర్ రాజేష్ బన్నీ డేవిడ్ కిరణ్ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు స్కూల్ మధ్య సుదీర్ఘ వివాదం

### లోక్ అదలాత్‌లో పరిష్కారం

**వాస్తవం:గోదావరిఖని ఆర్సీ**



అదనపు జిల్లా న్యాయస్థానంలో జరిగిన లోక్ అదాలత్‌లో భాగంగా సిద్ధార్థ హైస్కూల్ మరియు ఎడుకేషనల్ సొసైటీకి సంబంధించిన భాగస్వాముల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదం గురువారం అదనపు జిల్లా న్యాయమూర్తి టి. శ్రీనివాస రావు సమక్షంలో రాజీ కుదిరింది. ఇందుకు సంబం ధించి మల్లోజుల విజయానంద్ స్కూలు మరియు సొసైటీ గురించి గనుముక్కుల తిరుపతి,సజ్జనపు స్వామి, గనుముక్కుల వీరయ్య మరియు వారికి సంబంధించిన ఇతరులు ఈ వివా దంలో రూ" 3,90,00,000/- (అక్షరాలా మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలు) తీసుకొని సొసైటీ, స్కూలు మరియు తిరు పతికి సంబంధించిన మొత్తం వాటాను విజయానంద్‌కు ఇవ్వడానికి అంగీకరించి, తిరుపతికి రూ " 50,00,000 (అక్షరాల యాభై లక్షల రూపాయలు బయానాగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఎంతటి క్లిష్టమైన సమస్యకైనా రాజీమార్గమే రాజా మార్గం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.డి. ఉమర్ మరియు ఇరువర్గాల న్యాయం వాదులు సిరిగ సంజయ్ కుమార్ మరియు భూపతి శంకర్ పాల్గొన్నారు.




# రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో వన మహోత్సవం



మొక్కలను నాటిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్

వాస్తవం : గోదావరిఖని ఆర్ సి

వన మహోత్సవంలో భాగంగా నాలుగు లక్షల మొక్కలను నాటాలని పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఐదు ఆవరణలో ఈ రోజు జరిగిన వన మహోత్సవం లో ఎమ్మెల్యే, సింగరేణి అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని వెయ్యి మొక్కలు నాటారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వంతో పాటు సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు వారి ప్రాంతాన్ని టూరిజం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామన్నారు. ఆర్ఎఫ్సీఎల్ కంపెనీ ఆవరణలో ఎన్టీపీసీలో 55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూతపడిన మేడిపల్లి సింగరేణి ప్రాజెక్టు పై 3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్ సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

## అదుపు తప్పిన బైకు
# ఆర్టీసీ కండక్టర్‌కు గాయాలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వంకాయల రాములు వేములవాడ బస్ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం కిష్టంపేట నుంచి డ్యూటీ నిమిత్తం వేములవాడకు వెళ్లే సమయంలో కొనాయిపెల్లి శివారు వద్ద బైక్ అదుపు తప్పింది. దీంతో అతనికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని వేములవాడలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం



అన్నం పరబ్రహ్మ స్వరూపం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1546 వరోజుగా గురువారం వేముల వాడ పట్టణంలోని లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆల యాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. అన్నదాతలుగా పుట్టినరోజు కొండ శేఖర్- శ్రీలత దంపతులు, కూతురి పుట్టినరోజు సంద ర్భంగా దీటి రేణుక- గణేష్ దంపతులు, పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ వాస్తవ్యులు గజ్వెల్లి ప్రసాదరా వు- పావని దంపతులు, శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న -సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ -జ్యోతి దంప తులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామ డుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ - శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నా రులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతిని ధులు వెల్లడించారు. పేదవాడికి ఒక్క పూటైనా అన్నదా నానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని 92469 39388 నంబర్ కు గాని సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, ప్రతాప నటరా జు పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, గడీల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### పోచమ్మకు బోనం సమర్పించిన విద్యార్థులు
## ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి వేషధారణ

వాస్తవం : చందుర్తి



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గొప్పదైన ఆషాడ మాస బోనాల సందర్భంగా చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో గల మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు గురువారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మా ట్లాడుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు చిన్ననాటి నుండే మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నా రులు బోనం నెత్తిన పెట్టుకొని, పోతరాజుల వేషధార ణలో గ్రామ వీధుల వెంట ఆటలాడుతూ పాటలు పా డుతూ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనంసమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఏనుగుల రేణుక, మింగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పహిమ, మున్నిర విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

మహిళల పేరునే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.. వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పెద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు.. గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు ద్వారా జిల్లా మహిళా సమైక్య గ్రామ ఐక్య సంఘాలకు కమీషన్ రావడం జరిగింది ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు... మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.. ప్రమాద వశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వారు తీసుకున్న రుణం మాఫీ తో పాటు పది లక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు... లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, అన్ని మండల ఏపీఎం లు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు..



# సింగూర్ నీటిని విడుదల చేసిన మంత్రి దామోదర్





వాస్తవం : అందోల్

సింగూర్ ప్రాజెక్టు ద్వారా అందోల్ రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూర్ ప్రాజెక్ట్ ఎడమకాల వ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని రైతుల సాగుకు విడుదల చేశారు. రెండు పంటల క్రాప్ట్ హాలిడే తర్వాత జాడ లేని వానలతో సాగకు ఇబ్బంది అవుతున్న తరుణంలో ఈ నీటిని విడుదల చేశారు. మంత్రి ముందుగా గంగమ్మ తల్లికి పూజలు చేసి ఈ నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కెనాల్ పనులను పక్కనపెట్టి వదులుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు లోతట్టు ప్రాంతంలో ఉన్న చెరువులను నింపిన తర్వాత సింగూర్ కాలువల సీసీ లైనింగ్ పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దామోదర్ రాజా నరసింహ,ఫౌండేషన్చైర్మన్ త్రిష,పుల్కల్ మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, ప్రాజెక్టు ఈ ఈ బీమ్,అందోల్ ఆర్డీవో పాండు.డిప్యూటీ ఈ ఈ నాగరాజు ఏ డబ్ల్యు మజార్ జోగిపేట మార్కెట్ చైర్మన్ మక్కా జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,పట్లోళ్ల ప్రవీణ్ కుమార్,పాల్గొన్నారు.

## పెద్దపెల్లి జిల్లా రామగుండం ఆర్ ఎఫ్ ఎల్

# అమోనియా ప్లాంట్ లీకేజీ వల్ల షట్ డౌన్




వాస్తవం : ఫెర్టిలైజర్ సిటీ

రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఆర్ ఎఫ్ సి ఎల్ బుధవారం సాయంత్రం అమోనియం ప్లాంట్లో అమోనియా గ్యాస్ లైన్ పైప్ లీకేజ్ దీంతో ఉత్పత్తి నిలిచిపోయింది అమోనియా ప్లాంట్ లో ఎల్బో పైప్ లైన్ వెల్డింగ్ ఊడిపోవడం వల్ల లీకేజ్ జరిగినట్టు అధికారులు ఉద్యోగాలు పరిస్థితులు గమనించి వెంటనే సమాచారం ఇవ్వడంతో ప్లాంటు షట్ డౌన్ కావడం జరిగింది దీని ప్రవేశపెట్టాలంటే అధికారుల అంచనా 15 నుంచి 20 రోజులు సమయం.పడుతుందని రోజుకు3.850 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల ఈ పరిశ్రమ తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు యూరియా సరఫరా జరుగుతుంది కానీ ఉత్పత్తి నిలిచిపోయింది కాబట్టి గత సంవత్సరము 60 వేల యూరియా ఆర్ఎస్ఎల్ నుండి తెలంగాణకి ఇవ్వడం ఈ సంవత్సరం గత రెండు నెలల కింద షట్ డౌన్ రావడం వల్ల ఈ సంవత్సరము 30 వేల టన్నుల పరిమితం చేశారుఈ ఖరీఫ్ సీజన్ వల్ల ఉత్తర తెలంగాణ జిల్లాలకు సరఫరా నిలిచిపోయింది ఈ ఖరీఫ్ సీజన్ల ఎక్కువ పెంచాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది ఇప్పుడు ఈ పరిస్థితిలో షట్ డౌన్ కావడం వల్ల 15 నుంచి 20 రోజులు పడుతుందని అధికారులు అంచనా తిరిగి ప్రారంభమైనంక ఉత్పత్తి మళ్లీ యధావిధిగా ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రానికి సరఫరా అవుతుందని అంచనా వేస్తున్నారు అధికారులు

# భూముల సర్వేశిక్షణకు వచ్చిన ట్రైనింగ్ సర్వేర్లకు స్వాగతం

### అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్



వాస్తవం : రామగుండం

రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని భూముల సర్వే శిక్షణ కోసం వచ్చిన ట్రైనింగ్ సర్వేయర్లకు అంతర్గాం తాసిల్దార్ స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ అంతర్గాం మండలంలోని భూములపై సక్రమంగా సర్వే నేర్చుకొని రైతులతో మంచి సంబంధాన్ని కొనసాగించి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి వచ్చిన పిటీషనర్లకు సలహాలు, సూచనలు అందజేయడం జరిగిందని అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు.అనంతరం ట్రైనింగ్కు వచ్చినటువంటి సర్వేర్లు తాసిల్దార్ రవీందర్ పటేల్ ను శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లలిత కుమారి ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ శ్రీ కోయ హర్ష

### పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : రామగుండం

రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మండలంలో విస్తృతంగా పర్యటించడం జరిగింది. అనంతరం అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,అంగన్వాడీ కేంద్రం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పోట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని గ్రామ పరిసర ప్రాంతాల్లో గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని, పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ ఎం తిరుపతి ,ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి,డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం జరిగే ప్రదేశాలు

# పరిశీలించిన అధికారులు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో ఈరోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం డి టి ఓ లక్ష్మణ్ మరియు ఆర్ అండ్ బి శాంతం, ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, ఆర్టిఏ మేంబర్ సంగీతం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో, ప్రమాదాలు నివారించేందుకు ఎల్లారెడ్డిపేట మండలం నుంచి సిరిసిల్ల వరకు ప్రమాదాలు జరిగే స్థలాలను పరిశీలించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు మరియు రేడియం సైన్ బోర్డులు సోలార్ ప్యానల్ లైట్లు ఏర్పాటు చేసేందుకు పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటీ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు

# ప్రత్యేకంగా పోచమ్మకు బోనాలు





హత్నూర : వాస్తవం

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని హత్నూర మండలం కాసాల గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి బోనాలతో మహిళలు ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లారు.శివసత్తుల పూనకాలు విన్యాసాలు డప్పు చప్పట్లతో పరిసరాల ప్రాంతం సందడి వాతావరణం నెలకొన్నది అమ్మవారికి బోనాలతో పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడంతో ఆధ్యాత్మికం శుభ సంతరించుకుంది. యువకులు కేరింతలతో ఘనంగా బోనాల ఊరేగింపులు జరిగాయి.కుల మతాలకు అతీతంగా ఆలయ దగ్గర నివసించే మహిళలు బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించి భక్తులు మాట్లాడుతూ.. ఈ వర్షాకాలం పాడిపంటలు ఆయురారోగ్యాలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు.ఈ బోనాల ఉత్సవాల్లో గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**కార్డుతో 10 లక్షల కవరేజీ,ఆరోగ్య శ్రీ లబ్ధి**

**సొంత ఇంటి నిర్మాణానికి**

**5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం**

**నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

వాస్తవం : వేములవాడ

రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని,ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్‌లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు.పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డుతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు.పెట్రోల్ బంక్,ఆర్టీసికు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, వీటి ద్వారా దాదాపు 3,000 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్య





క్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ రాము, డిఎం సివిల్ సప్లై రజిత తాసిల్దార్లు , లబ్ధిదారులు,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## పడమటి తండా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**మహేశ్వరం బీజేవైఎం ఉపాధ్యక్షులు**

**కాట్రావత్ వినోద్ రాథోడ్**

చేవెళ్ల : వాస్తవం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో... బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్. వినోద్ రాథోడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి.. గ్రామంలో ఉన్న పెద్దలు భారీ సంఖ్యలో తరలి రావడం జరిగింది. వైద్యులు ప్రతి ఒక్కరిని సమస్యలు అడిగి తెలుసుకోవడం మరియు ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు ముందుకొచ్చి రక్తదానాన్ని ఇచ్చి.. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రతి ఒక్కరికి వైద్యం నిర్వహించినట్లుగా బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావ



త్ వినోద్ రాథోడ్ తెలియజేశారు.. అనంతరం కాట్రావద్ వినోద్ రాథోడ్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు చంద్రశేఖర్, శశికాంత్, నరేష్, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ.. లో ఉన్న పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది పి. తావు, కే కృష్ణ పి సురేష్ పి భాస్కర్ ఎన్. రాజు పి రవి ఏ కృష్ణ కే మోహన్ కె. హరిచంద్ర వి శ్రీను తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉపాధ్యక్షులు కాట్రావత్. వినోద్ రాథోడ్ ప్రతి ఒక్కరికి మరియు ఆర్కాన్ ఆస్పత్రి యజమానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలుతెలియజేశారు.

## ఎన్ఎఫ్‌బిఎస్ పై అవగాహన కల్పించండి



వాస్తవం : రాజేంద్రనగర్

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) పై అవగాహన కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం సభ్యులు. గురువారం ఎమ్మార్వో కార్యాలయంలో దళిత రత్న పత్యార నరసింహ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల మాజీ చైర్మన్ పంబాల రాజు,తదితరులు ఎమ్మార్వో బొమ్మ రాములను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ...దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, రేషన్ కార్డు కలిగిన కుటుంబ పెద్ద ఏదైనా కారణం చేత చనిపోతే ఆర్థికంగా చేయూతను అందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చాలామందికి ఈ పథకం వివరాలు తెలియవని గుర్తు చేశారు. అర్హత ఉన్నా వివరాలు తెలియక ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎన్ ఎఫ్ బి ఎస్ స్కీం అందేలా చూడాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మార్వోను వినతి పత్రంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ గొడుగు సంజీవ,శివ,కొత్తపల్లి సంతోష్,రవి,రాము,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్**

## వెంటనే విడుదల చేయాలి

వాస్తవం : ఫెర్టిలైజర్ సిటీ

పి డి ఎస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరుగురాల కళ్యాణ్ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రి యంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది.ఈ సందర్భంగా పి డీ ఎస్ యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరు గురాల కళ్యాణ్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయింది అన్నారు దాదాపు రాష్ట్రంలో 8,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా ఇంటర్ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికె




ట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ పోస్ట్ కార్డులను గోదావరిఖని తపాలా కార్యాలయం నందు తెలంగాణ సచివాలయం కు పోస్ట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో మంచి ఆదాయం

ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి శేఖర్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఆయిల్ పామ్ పంట సాగిస్తే అధికగా లాభాలు ఆదాయం జరుగుతుందని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపేట గ్రామంలో గురువారం ఆయిల్ పామ్ తోటలను పరిశీలించారు.రైతులు ఆయిల్ పామ్ సాగు ద్వారా ఏడాదికి లక్షా యాభై వేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవచ్చని టి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది.ఈ పంటతో మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి రైతుకు కేవలం రూ.20కే మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఎకరాకు రూ.4,200 వరకు సబ్సిడీ మంజూరవుతోంది," అని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా విస్తృత రాయితీలు అందుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీ, చిన్నకారు రైతులకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సిడీ లభించనుందని చెప్పారు.మన జిల్లాలో నీటి వనరులు,నేల తేమ అందుబాటులో ఉన్నాయి.ఆయిల్ పామ్ పంటకు ఇవి అనుకూ లంగా ఉంటాయి. కాబట్టి రైతులు ముందుకు వచ్చి ఈ సాగు చేపట్టాలని శేఖర్ రైతులకు సూచించారు.



అనంత రం ఆయిల్ పామ్ గెలల కోతను పరిశీలించిన ఆయన, పంట దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతులకు అవ గాహన కల్పించారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతుల ఆర్థిక స్థితిలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్ర మ అధికారి లత మాట్లాడుతూ... మన జిల్లాకు ఈ సంవత్సరం ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం 2000 ఎకరా లు,అయితే ఇప్పటికే పెద్ద ఎత్తున రైతులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వేము లవాడ నియోజకవర్గ ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి లోకేష్,గోవర్ధన్,మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ట్రీ యూనిక్ కంపెనీ జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్,ఏఈఓ, తదితరు లు,రైతులు పాల్గొన్నారు.

# వాస్తవం ఎఫెక్ట్

### మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లు సీజ్



వాస్తవం : అందోల్

అక్రమ మట్టి తరలిస్తే కేసులే ఎస్ఐ పాండు అనే శీర్షికతో ఇటీవల వాస్తవం పత్రికలో ప్రచురిత మైన న్యూస్ ఎఫెక్ట్తో ఆందోలులోని ఓ వెంచర్ లోకి అక్రమంగా తరలిస్తున్న నాలుగు మట్టి టిప్పర్లను ఎస్ఐ పాండు సీజ్ చేశారు. కోకాపేట్ కు చెందిన నాలుగు టిప్పర్ లను డ్రైవర్లను అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. ఇకముందు అక్రమంగా మట్టి తరలిస్తే ఇలాగే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

### బాధిత కుటుంబాలను

# పరామర్శించిన చల్మెడ



వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామానికి చెందిన నాగుల వేణు ఇటీవల మృతిచెందగా, అలాగే రుద్రవరం గ్రామానికి మాజీ ఎంపిటిసి అల్వాల పరుశ రాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట నాయకులు మ్యాకల రవి,ఆర్ సి రావు,లక్ష్మణ్, బుర్ర రాజశేఖర్,సాయి,నడిగొట్ల హరికృష్ణ, మెడికల్ రాజిరెడ్డి,కట్ట తిరుపతి,కట్ట ఎల్లయ్య,గుండెల్లి శ్రీనివాస్, తునికి నరేష్,పచిమట్ల శ్రీనివాస్,తునికి శ్రీకాంత్, పార్వతి అంజి,కుశ మల్లయ్య,ఎరుకల కిషన్,పార్వతి అంజయ్య,కూతురు బక్కాయ్యా,ఎల్లా రాంరెడ్డి,చిట్కూరి అశోక్,మునుకుట్ల సునీల్,అనుముల భరత్, ఎరుకల లచిరెడ్డి ఎరుకల రాజిరెడ్డి,అభిమన్యు,మెరుగు శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఎర్రం రవి తదితరులు ఉన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పోస్ట్ కార్డ్ ఉద్యమం

వాస్తవం : ధర్మారం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటో ను కరెన్సీ పై ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరుపోతుల పరిసరాం దేశవ్యాప్తంగా లక్ష పోస్ట్ కార్డు ఉద్యమాన్ని గత నెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆఫ్ కళాశాల నుండి రథయాత్ర ప్రారంభించారు. గురువారం ధర్మారం మండల కేంద్రానికి చేరుకున్నరథయాత్ర కు మండల కేంద్రానికి చెందిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో దళిత, బహుజనులు ఘన స్వాగతం పలికారు, అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జేరుపోతుల పరుశురాం, బొల్లి స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలినప్పుడు అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవమని గ్రహించి 1935 ఏప్రిల్1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడిందని నాడు అంబేద్కర్ లేకుంటే నేడు ఆర్బిఐ



లేదని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రతి జిల్లా నుండి 500 మందితో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ బాక్స్ లో వేయడం జరుగుతుందన్నారు ,జాతీయ జెండా రూపకల్పన కమిటీ ఏర్పడిన రోజు జాతీయ జెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 కాగా జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లక్ష మందితో పోస్ట్ కార్డ్ లు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బొల్లి స్వామి అధ్యక్షత వహించగా దళిత,బహుజన నాయకులు,మాల సంఘం జిల్లా అధ్యక్షులు,దేవి రాజలింగయ్య,గంధం నారాయణ ,సుంచు మల్లేశం,మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య ,చొప్పదండి మల్లేశం,కె పోచయ్య,ద్యాగేటి కొమురయ్య, రెడపాక శ్రీనివాస్,తాళ్ల తిరుపతి,దేవి కిషోర్,మహేష్ ,రాజ్ కుమార్,రాజయ్య,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### కేశ్య నాయక్ ఫౌండేషన్ ద్వారా

# స్కూల్ బ్యాగుల పంపిణీ



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండల పరిధిలో పల్లెతాండా,అందుగుల, కూబ్య తండా ఆసిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించి కెశ్య నాయక్ ఫౌండేషన్ ద్వారా ఫౌండర్ సూర్య నాయక్ స్కూల్ బ్యాగ్స్,డిక్షనరీ స్టేషనరీ కిట్స్ డొనేట్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె నాను,వి హున్యా నాయక్,చంప్లి బాయి స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగకు హాజరైన బిజెపి శ్రేణులు

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలంలోని కలికోట తండాలో తీజ్ పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజక వర్గ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరావు,బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్,ఎడమల వినోద్ రెడ్డి,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కాసోజి ప్రతాప్,ఆరే శివ,రాంసింగ్, జెలందర్,వంతడుపుల సుధాకర్ కొంపల్లి రాజేందర్



,నారాయణ,ప్రసాద్,రాజేష్,మధు, ప్రసాద్, రాజేష్, ప్రవీణ్,సునీల్,శ్రీను,కమలకర్ తదితరులు పాల్గొన్నారు